కర్నూలు | నంద్యాల
వార్త
30 మార్చి , 2024 శనివారం పేజీలు 4

## పోలింగ్‌పై.. శిక్షణ కార్యక్రమాలు

: 5181 మందికి 4 సెషన్‌లలో శిక్షణ

: జిల్లా ఎన్నికల అధికారికలెక్టర్ డా.జి.సృజన టెలికాన్ఫరెన్స్



**కర్నూలు, మార్చి 29, ప్రభాతవార్త :** పిఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ఈనెల 30, ఏప్రిల్ 01 తేదీల్లో పిఓలు, ఏపీఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మాన్ పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, ఈవీఎం నోడల్ అధికారులు, ఆర్వోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30, ఏప్రిల్ ఒకటవ తేదీల్లో పిఓలు, ఏపీఓలకు సుంకేసుల రోడ్ లోని ఎమ్మార్సీ కన్వెన్షన్ హాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. మొత్తం నాలుగు సెషన్లలో 8 నియోజకవర్గాలకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు.. 30వ తేదీన మొదటి సెషన్ లో మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలకు, రెండవ సెషన్ లో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలకు, ఏప్రిల్ 1వ తేదీన మొదటి సెషన్ లో కోడుమూరు, ఆదోని నియోజకవర్గాలకు, రెండవ సెషన్ లో కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలకు శిక్షణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం పిఓలు, ఏపీవోలు 5357 మందిని నియమించగా, ఇందులో 176 మంది రిటైర్మెంట్ తదితర కారణాలవల్ల ఆర్డర్స్ సర్వ్ చేయలేకపోయామన్నారు.. మిగిలిన 5181 మందికి ఆర్డర్స్ సర్వ్ చేశామని, వీరికి 30, 01 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ తెలిపారు.ఆర్డర్స్ తీసుకున్న పీవోలు, ఏపీవోలు అందరూ తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. హాజరు కాకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఏదైనా అనారోగ్య కారణాల వల్ల హాజరు కాకపోతే, మినహాయింపు కోరుతూ దరఖాస్తు అయినా పంపి ఉండాలన్నారు.. శిక్షణ లో తప్పని సరిగా అటెండెన్స్ తీసుకోవాలని, హాజరుకాని వారు ఉంటే, వారికి తదుపరి సెషన్కు హాజరు కావాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలియజేయాలని 2లో

## తెలుగుదేశం పార్టీది విజన్.. వైకాపాది పాయిజన్..!

- మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన సైకో జగన్
- కర్నూలును న్యాయరాజధాని చేశావా జగన్
- ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరిన జనసందోహం
- తేదేపా అధికారంలోకి వస్తే బనగానపల్లెలోని పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం
- బనగానపల్లెలో విజయవంతమైన చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభ



**తెలుగుదేశం పార్టీది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విజన్ అయితే వైకాపాది మాత్రం పాయిజన్ అని తేదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల కాట్రెడ్డి లేఔట్ నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి,నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుల మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితర తేదేపా ముఖ్య నాయకులు చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పెట్రోల్ కూడలికి చేరుకుని తేదేపా 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తేదేపా జెండాను ఆవిష్కరించారు.**

**బనగానపల్లెరూరల్,మార్చి29, ప్రభాతవార్త:** ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అమరావతిని రాజధానిగా అంగీకరించిన సైకో జగన్ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు.అలాగే కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తానని చెప్పి చేశాడని ఆయన ప్రశ్నించారు. అలాగే ప్రజల పై జే ట్యాక్స్ పేరుతో వారి జేబులను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా జే బ్రాండ్స్ పేరుతో కల్తీ మద్యాన్ని అందించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అయితే నాడు దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకు తేదేపాను స్థాపించడం జరిగిందన్నారు. పేదవారి జానెడు పొట్ట నింపేందుకు కిలో బియ్యం రూ.2లకు అందించిన ఘనత తేదేపాకు దక్కుతుందన్నారు. పేదలకు సంక్షేమం, అభివృద్ధిని మొట్టమొదటిసారిగా పరిచయం చేసిందే తేదేపానేనని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మన రాష్ట్రంలో సంపదన సృష్టించి ఆ సంపదను పేదలకు పంచడమే ధ్యేయంగా తేదేపా పనిచేస్తుందన్నారు. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది తేదేపానేనన్నారు. నదులు అనుసంధానం చేయాలని బాధ్యత తేదేపా తీసుకుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేయడం.. 2లో





## మంచి చేసిన ప్రభుత్వానికి.. రాఖీ కట్టండి..!

- ఎమ్మిగనూరులో మేమంతా సిద్ధం సభకు పోటెత్తిన జనం
- నేను మీకోసం 130 సార్లు బటన్ నొక్కా.. మీరు రెండు సార్లు మాత్రమే నొక్కాలి
- రాష్ట్ర భవిష్యత్తు కొనసాగాలంటే తిరిగి వైసిపి అధికారంలోకి రావాలి..
- పోత్తుల పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి..
- మళ్లీ ముఖ్యమంత్రిగా ఎమ్మిగనూరుకు తిరిగివస్తా..





**మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి.పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపి ఒక్కటే. రూ.2లక్షల70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం.ఇంత మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నా. చంద్రబాబు హయంలో ఒక్క రూపాయి అయినా వేశారా..?ప్రతి పక్షాలు మోసాలను నమ్ముకున్నాయి. చేసిన మంచిని మాత్రమే మేం నమ్ముకున్నాం అని సీఎం జగన్ ఎమ్మిగనూరు నందు వీవర్స్‌కాలనీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధ్యక్షులు సిఎం జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర మొదలు పెట్టారు. ఈరోజు ఒక మహసముద్రంలా కనిపిస్తుంది అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన ఒక్కడిపై యుద్ధానికి ప్రతిపక్షాలన్నీ కలసి కట్టుగా వస్తున్నాయని పేర్కొన్నారు. మీ బిడ్డను ఆశీర్వదించడం కోసం మీరంతా రావడం పూర్వజన్మసుకృతం..అవ్వాతాతలందరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.**

**ఎమ్మిగనూరు, మార్చి 29 ప్రభాతవార్త:** మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పోత్తులను, జిత్తులను, మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? పెత్తందార్లను ఓడించేందుకు నేను సిద్ధం..మీరంతా సిద్ధమా..? సిద్ధమైతే అందరూ చేతులు ఎత్తి సమాదానం చెప్పాలని జగన్ చెప్పడంతో కార్యకర్తలు పెద్దఎత్తున చేతులు ఎత్తి మేము కూడ సిద్ధమే అంటూ నినాదాలు చేశారు. 58నెలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మనం చేసిన మంచి కొనసాగాలని ప్రతి గుండె కోరుకుంటోంది. పేదలంతా ఒక వైపు, పెత్తం దారులు మరో వైపు. పేదల వ్యతిరేకులకు ఓడించండి..మీ బిడ్డను గెలిపించండి అంటూ సిఎం జగన్ పిలుపునిచ్చారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం. పిల్లల చదువు గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు..పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువకోవాలి... విద్యారంగాన్ని విస్మరించిన టిడిపికి ఓటు వేస్తారా..? ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నాం.. మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు..కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నాం అని సిఎం జగన్ పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తా_న్నాడు..చేశాడా..? ఇంటికో ఉద్యోగం... 2లో





## క్షణ క్షణం.. భయం.. భయం..!

- చీకట్లో పాఠశాలల ఆవరణం....
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ప్రభుత్వ నూతన భవనాలు

**రాత్రి సమయంలో ఒక ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే ఎంతో ఇబ్బంది పడతాం. ఇక విద్యుత్ రావడం ఆలస్యమైతే విష పురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. అలాంటిది ఏకంగా ప్రతిరోజూ వందల్లో బాలికలు విద్యనభ్యసించే పాఠశాలల ఆవరణలో విద్యుత్ దీపాలు లేక ఆ ప్రాంతం చీకట్లో మగ్గుతుంది. ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడి బయటికి రావాలంటే క్షణం క్షణం భయంగా నడాల్సిన పరిస్థితి నెలకొంది. మరో ముఖ్య విషయం ఏమంటే ఈ పాఠశాల ఆవరణలో ప్రారంభానికి నోచుకోని రెండు ప్రభుత్వ నూతన భవనాలు ఉపయోగంలో లేకపోవడంతో ఆ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి.**



**మిడుతూరు, మార్చి29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని గ్రామ వెలుపల దాదాపు 7.30 ఎకరాల విస్తీర్ణంలో కస్తూర్బా పాఠశాల, మోడల్ పాఠశాల, ఆ పాఠశాలలకు చెందిన బాలికల హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్స్ ప్రారంభానికి నోచుకోని రెండు గ్రామ వార్డు సచివాలయ నూతన భవనాలు ఉన్నాయి. అయితే సాయంత్రంకాగానే ఆ ప్రాంతంఆవరణం అంతా చీకట్లో కమ్ముకుంఉంది. ఎలాంటి విద్యుత్ దీపాలు లేవు. ఏదైనా అవసరమైబయటికి వస్తే బాలికలు గానీ సిబ్బంది కానీ ఉపాధ్యాయులు కానీ చీకట్లో నడాల్సిందే. ముఖ్యంగా కస్తూర్బా పాఠశాలలో ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో విధులు నిర్వహించే వారితో పాటు సిబ్బంది కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామం చివరన ఈ ప్రాంతం ఉండడంతోవిష పురుగుల అత్యధికంగా సంచరిస్తుంటాయి. గతంలో వీటిబారిన పడిన సందర్భాలున్నాయి. మరోవైపు పాఠశాలల ఆవరణలో ప్రారంభానికి నోచుకోని నూతన గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఇవి అసాంఘిక కార్యక్రమాలకు అనుకూలంగామారి అడ్డాగా తయారయ్యాయి. ఈ భవనాలకు అత్యంత సమీపంలో కస్తూర్బా పాఠశాల మహిళల హాస్టల్ ఉన్నాయి. కానీ అడ్డు అదుపు లేకుండా ఈ భవనాలను తమ కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం పరిపాటే అయ్యింది. పాఠశాలల ఆవరణ చుట్టూ భారీ ప్రహారీగోడ ఉన్న ముఖ ద్వారం వద్ద గేటు లేకపోవడంతో రాకపోకలకు ఇష్టారాజ్యంగా మారింది. భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారకుండా ముఖద్వారం గోడకు గేటు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడి నుండో సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి విద్యనభ్యసించే బాలికలకు భద్రత లేకపోవడం అందరిలో అభద్రతాభావం ఏర్పడుతుంది. ఇది ఇతర ప్రాంతాలకు చెడుగా ప్రచారం జరిగిన ఎవరు అడ్డుకోలేని పరిస్థితి. అదేవిధంగా రాత్రి సమయంలో పాఠశాలల ఆవరణలో విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేసి బాలికలకు, మహిళా సిబ్బందికి ఇబ్బంది కలవకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో.. గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు..!

: పలుచోట్ల క్రీస్తు శ్రమలను వివరిస్తూ ర్యాలీలు



**కర్నూలు, మార్చి 29, ప్రభాతవార్త :** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. జిల్లాలోని అన్ని చర్చిలలో మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ఎక్కడికక్కడ క్రైస్తవ సంఘాల గురువులు క్రీస్తు సిలువ మరణం పై ఉపన్యాసాలు ఇచ్చారు. మానవజాతి పునరుద్ధరణ కొరకే ఏసు క్రీస్తు సిలువ మరణం పొందాలని చెప్పారు. క్రైస్తవ్యం అంటే సాటి మనుషులను ప్రేమించడమేనని వివరించారు. కర్నూలు నగరంలో చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఉన్న ఆర్సీఎం చర్చి నుండి రాజవిహార్ సెంటర్, కలెక్టరేట్, సి క్యాంప్, నంద్యాల చెక్ పోస్ట్, వెంకయ్య 2లో

## ఆలూరు తెలుగుదేశం పార్టీ టికెట్‌పై.. వీడిన ఉత్కంఠం..!

- తెదేపా అభ్యర్థిగా బి వీరభద్రగౌడ్
- ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సంబరాలు జరుపుకున్న తెదేపా నాయకులు,కార్యకర్తలు



**ఆలూరు,మార్చి 29,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా ఆలూరు తెలుగుదేశం పార్టీ టికెట్‌పై నేతల్లో ఉత్కంఠ నెలకొని ఉంది. అయితే ఈ ఉత్కంఠకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్కంఠకు తెరతీస్తూ ఆలూరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా బి వీరభద్రగౌడ్ పేరును ప్రకటన చేయడంతో ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వీరభద్రగౌడ్ అభిమానులు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

**రాజకీయ ప్రస్థానం :** తండ్రి ముద్దబసనవగౌడ్ తెదేపా ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ శ్రీశైలం దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యుడిగా కొనసాగాడు. ఆయన వారసత్వాన్ని అందుకున్న వీరభద్రగౌడ్ రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో ఆలూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో (1836)ఓట్లతో ఓటమి చెందారు. ఆలూరు తెదేపా ఇంచార్ ్జగా 2014-19వరకు కొనసాగారు.

## టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా.. నేనే పోటీచేస్తా..!

- మంత్రాలయంలో టిడిపి జెండా ఎగురవేస్తాం
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం,మార్చి 29,ప్రభాతవార్త:** ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా నేనే పోటీచేసి గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతానని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవం గ్కేంద్రమైన మంత్రాలయంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు తిక్కాండ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం టిడిపి జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి పార్టీ పాటుపడుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారం చేపడుతుందని అన్నారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి చం ద్రబాబును సిఎం చేయాలన్నారు. మంత్రాలయంలో టిడిపి జెండాను ఎగురవేస్తామన్నారు.కావును నన్ను అనగా తిక్కారెడ్డిని ఆశీర్వదించి మీ ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,తెలుగు యువత నాయకులు దివాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఫిషర్‌మాన్ మాజీస్టేట్ డైరెక్టర్ నవీన్‌కుమార్, వ్యాసప్పస్వామి, భరద్వాజ్‌శెట్టి, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష ్ణమోహన్‌రెడ్డి, విజయరామిరెడ్డి,ఎల్లారెడ్డి,వక్రాని వెంకటేశ్వర్లు, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలతో సంబంధం లేని అర్చకులపై.. దాడి హేయమైన చర్య



**కర్నూలు విద్య, మార్చి 29, ప్రభాతవార్త:** ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేని అర్చకులపైన ఆకారణంగా వైసీపీ నాయకులు దాడిచేయడం హేయమైన చర్యగా రాష్ట్రీయ బ్రహ్మణ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కే శ్రీనివాసరావుపేర్కొన్నారు. కాకినాడలోని పురాతన శివాలయంలోని అర్చకులపైన వైసీపీ మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రరావు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వచ్చిన తరువాత అర్చకులపై బ్రహ్మణులపై దాడులు నిత్య కృత్యమయ్యాయి. అంతకు ముందు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓంకార క్షేత్రంలో భక్తులకు ఉచితంగా దర్శనం కల్పించమని అర్చకులపైన దేవస్తానం చైర్మన్ వైసీపీ నాయకుడు చెర్నకోలుతో దారుణంగా దాడిచేయడం జరిగిందన్నారు. ఈరోజు కాకినాడలో పురాతన శివాలయంలో పనిచేస్తు ఎలాంటి రాజకీయాలతో సంబంధంల లేని అర్చకులపై వైసీపీ నాయకుడు మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రరావు దాడిచేయడం చుస్తుంటే వైసీపీ నాయకులకు దేవాలయాలన్న, దేవుళ్లన్న, అర్చకులు అన్న ఏమాత్రం గౌరవం లేదనిపిస్తోందన్నారు. వివజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో వెండి సింహాలను ఎత్తుకు వెళ్లిన వాళ్ళను, దేవుడి రథాన్ని తగలబెట్టిన వాళ్ళను, ఆంజనేయస్వామి చేతిని విరగొట్టిన వాళ్ళను, రాములవారి విగ్రహానికి తలతీసిన వాళ్ళను ఇంత వరకు కనిపెట్టకపోవడం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వైసీపీ వారికి హిందూ దేవాలయాలపై దేవుళ్ళపై, అర్చకులపై ఎంతటి చులకన భావం అందరికి అర్థమవుతుందన్నారు. బ్రహ్మణుల కోసం టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బ్రహ్మణ కార్పొరేషన్ నిర్వర్యం చేసి పేద బ్రహ్మణుల పొట్టకొట్టిన పాపం వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. దాడి చేసిన వైసీపీ నాయకుడు సిరియాల చంద్రారావుపై నామమాత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపేసుకుంటున్న పోలీసులు వారి చర్యలను కూడ ఖండిస్తున్నట్లు చెప్పారు.

## ప్రాణం పోయినా.. పార్టీ వీడను..!

- తెదేపా ఇంచార్జ్ మీనాక్షినాయుడు

**తెలుగుదేశం పార్టీ అంటే పిచ్చి అని పార్టీ ఆవిర్భావం నుండి పసుపు తమ్ముళ్లతోనే నా అనుబంధం..నా బలం..నా బలగమంతా తెలుగుదేశం కుటుంబ సభ్యులతోనేనని ప్రాణం పోయినా పార్టీ వీడనంటూ టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు.**



**ఆదోని,మార్చి 29,ప్రభాతవార్త:** శుక్రవారం తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి తెదేపా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పుట్టి నేటికీ పార్టీ బలంగా ఉండడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలే పార్టీకి బలమని కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అలానే పొత్తులో భాగంగా ఆదోనిలో బిజెపి అభ్యర్థి పార్థసారథిని,కర్నూలు పార ్లమెంట్ అభ్యర్థి నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,భారతీయ జనతా పార్టీలో ఉన్న ప్రతి సైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో చేరుటకు దరఖాస్తుల స్వీకరణ - ప్రిన్సిపాల్ సుజన



**పగిడ్యాల, మార్చి 29,ప్రభాతవార్త :** ఏపి మోడల్ స్కూల్ పగిడ్యాలలోని జూనియర్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరంప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరి స్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 28వతేదీ నుండి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చనీ అన్నారు. కళాశాలలో ఎంపీసి, బైపీసి, సీఈసి ఎంఈసి కోర్సులలోప్రవేశాలు కల్పించడంతోపాటు ఆంగ్లమాధ్యమాలలో పూర్తిగా ఉచితంగా విద్యాబోధన అందిస్తామన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ, పాఠశాలలో10వ తరగతి ఉత్తీర్ణులైన ఎస్ఎస్‌సి 2024-పరీక్షలలో హాజరైన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తులు చేసుకోవచ్చాన్నారు. ఈనెల 28 నుండిమేనెల 22వతేదీవరకు దరఖాస్తులు చేసుకోవచ్చనీ ఓసి, బిసీ, ఈడబ్ల్యూఎస్, విద్యార్థులు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 150లు దరఖాస్తు రుసుము చెల్లించి జర్నల్ నెంబరు ఆధారంగా వెబ్‌సైట్ నందు ధరఖాస్తు సమర్పించాలన్నారు. మార్కుల మెరిట్, రిజర్వేషన్,రూల్స్ ప్రకారం ప్రవేశాలు కల్పించడం జరుగుతుం దన్నారు. దూరప్రాంత విద్యార్థినీలకు హాస్టల్ వసతివుందనీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సబ్జక్టులకు అనుభవం పొందిన నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన, ప్రైవేట్‌కళాశాలలకుధీటుగా విద్యాబోధన ,ఉత్తీర్ణతశాతం వస్తుందికావున విద్యారు ్థలు , వారి తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపాల సుజన కోరారు.

## తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హొళగుంద,మార్చి 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆద్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,సిహెచ్ శేషగిరిలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తన చైతన్య రథంపై సుడిగాలి పర్యటన జరిపి ఎన్నికల ప్రచారం కొనసాగించారన్నారు. అప్పటికే సినిమా రంగంలో సాధించిన అనితరసాధ్యమైన ఆదరణతో ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పార్టీ పెట్టిన 9నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తెదేపా అందరిని ఆశ్చర్య పరిచిందన్నారు. ఎన్‌టిఆర్ అనంతరం చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని తన భుజాలపై మోస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుని అఖండ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆలూరు నియోజకవర్గంలో తెదేపా ఏ నాయకుడికి టికెట్ ఇచ్చినా ప్రతిఒక్కరు కలిసిక ట్టుగా పనిచేసి ఆలూరు నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,గాదిలింగప్ప,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం,పీరా,యువనాయకుడు మోయిన్,సాయిభేష్,మంగయ్య, లక్ష్మన్న, భీమేష్,అబ్దుల్లా,హెబ్బటం మల్లికార్జున,మల్లయ్య,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్



**ఆలూరు,మార్చి 29,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెదేపా రాష్ట్ర నాయకులు నారాయణ, డాక్టర్ నెట్టెప్ప,జిల్లా నాయకులు నరసప్పలు అన్నారు. శుక్రవారం ఆలూరులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు తెదేపా పార్టీని స్థాపించిన 9నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు,బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. నిరుపేద ప్రజలకు కూడు,నీరు,గుడ్డ కల్పించిన ఘనత ఎన్‌టిఆర్‌దేనని ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెదేపా నాయకులు సురేంద్ర,సోమశేఖర్ నాయుడు,ముద్ద రంగ,గూళ్యం రామాంజి,నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడంలో అవగాహన కలిగి ఉండాలి



**చిలకలడోణ(మంత్రాలయం),మార్చి 29,ప్రభాతవార్త:**బాలికలకు బాల్య వివాహాలు చేయడంలో తల్లిదండ్రులు కనీస అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ కౌశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు బాలికలను తప్పకుండా చదివించాలన్నారు.చిన్న వయసులోనే వివాహాలు జరిపించే పద్ధతిని తలిదండ్రులు మానుకోవాలన్నారు.బాల్య వివాహాలు చేయడం వలన బాలికలు భవిష్యత్‌లో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు.కావున బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మిభాయి,ప్రిన్సిపల్ శాంతి,అంగన్‌వాడి టీచర్లు ఫాతిమా,రజియా,శ్యామల,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## వారహియాత్ర విజయవంతం కావాలని సర్వమత ప్రార్థనలు



**ఆళ్లగడ్డ, మార్చి 29, ప్రభాతవార్త:** జనసే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారహియాత్ర ఎన్నికల ప్రచారం శనివారం నుండి పిఠాపురంలో ప్రారంభంవ కానున్న ఆళ్లగడ్డ తాలూక ఇంచార్జీ ఇరిగెల రాంపుల్లారెడ్డి అదేశాల మేరకు రాయలసీమ జోన్ 2 ఎన్నికల కమిటీ సభ్యులు మహాబూబ్ వుసేన్ ఆధ్వర్యంలో వారహియాత్ర విజయవంతం కావాలని, పవన్ కళ్యాణ్ పిఠా పురం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ శుక్రవారం ఆళ్లగడ్డలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుర్రప్ప, బాబు, రాజారాం, జాకీర్, మా బాష, నాగేంద్ర, డాలు రత్నమయ్య, సుబ్బరాయుడు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పోలింగ్ కేంద్రాలు తనిఖీ



**హొళగుంద,మార్చి 29,ప్రభాతవార్త :** మండలంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆర్‌ఓ రామునాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని నెరణికి,చిన్నహ్యాట,ఎల్లార్తి,మార్లమడికి, హొళగుంద,హెబ్బటం తదితర గ్రామాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో నీరు,విద్యుత్,డోర్లు,టాయిలెట్లు సక్రమంగా ఉన్నాయా..లేదా..అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 85ఏళ్ల వయసు ఉన్న వారు ఎవరైనా ఉంటే ఫారం 12డి ఉపయోగించి ఇంటి వద్దనే తమ యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. మండలంలో 41,467ఓటర్లు ఉన్నారని వారంతా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఇంకా ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే ఏప్రిల్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే పార్టీ కార్యక్రమాలు,బహిరంగ సభలు ఉంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో 6పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక గ్రామాలుగా ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌రాజు,ఎంపిడిఓ ఆజాద్,ఆర్‌ఐ దినోజ్ రాజశేఖరన్,విఆర్‌ఓ నాగరాజు,సిబ్బంది పాల్గొన్నారు.

## శుభ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు



**నందికొట్కూరు,మార్చి 29,ప్రభాతవార్త:** పట్టణంలోని సి.ఎస్.ఐ.చర్చి నందు శుభ శుక్రవారం ఆరాధనలో క్రీస్తు శిలువ శ్రమలను సంఘస్తులక రెవ.నర్రా మైఖేల్ శ్యాంసుందర్, రెవ.ఉత్తమ్ వర వివరించారు. 40రోజుల ఉపవాసన ప్రార్థనలుముగిసిన తరువాత రోజు పరిశుద్ధ శుక్రవారం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రార్థనలు చేస్తు క్రీస్తు సిలువలో పలికిన మాటలను సమస్త మానవాలి పాపులను రక్షించుటకు పడిన శ్రమలను గుర్తు చేస్తూ మనుషులు పరలోక రాజ్యం చేరుటకు నడవ వలసిన దారిని సుగమమం చేశారని వారు తెలిపారు. శుక్రవారం రోజు సిలువలో తన ప్రాణం వదిలి తనకు అప్పచెప్పిన పనిని ముగించుకొని పరలోక దేవుడుకి ప్రాణం అప్పగించేను అని వారు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జాన్‌క్రిసోస్టం, కోశాధికారి జయచంద్ర, స్త్రీల మైత్రి అధ్యక్షురాలు సుమతశ్యాంసుందర్,ఉపాధ్యాక్షురాలు విజయకుమారి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సులేమాన్ మృతి పార్టీకి తీరని లోటు -ఎమ్మెల్యే

**- యం.పి.ఎమ్మెల్యే, మాజీ ఎమెల్యే నివాళీలు**



**వెలుగోడు,మార్చి 29,ప్రభాతవార్త:** వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ మైనార్టీ నాయకులు, జిల్లా పరిషత్ కో-ఆప్షన్‌మెంబర్ సయ్యద్ సులేమాన్ గురువారం అర్ధరాత్రి ఆకస్మిక మృతి చెందార. ఈ విషయం తెలిసిన వెంటనే నంద్యాల పార్లమెంట్ యం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శుక్రవారం మృతదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సులేమాన్ సర్పంచ్‌గా పని చేసి ప్రజల మద్దతు పొందారని అలాగే ప్రస్తుతం కో-ఆప్షన్ మెంబర్‌గా కొనసాగుతు న్నారని ఆయన మృతి వైసిపికి తీరని లోటని అని తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అంత్య క్రియలు ముగిసేంత వరకు ఎమ్మెల్యే ఉన్నారు. అంత్య క్రియలకు అభిమా నులు, నాయకులు భారీగా పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో యం.పి.పి. లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, సింగిల్ విండో ప్రశిడెంట్ వంగాల నాగేశ్వర్‌రెడ్డి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నివాళీలు :** వెలుగోడు మాజీ సర్పంచ్ సయ్యద్ సులేమాన్ మృతి చెందిన విషయం తెలియగానే శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మృతదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులన పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు



**నందవరం, మార్చి 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తెలుగుదేశం పార్టీ కారా ్యలయం దగ్గర 42వ తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత ్సవ వేడుకలు శుక్రవారం మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ పుష్పావతి, టిడిపి సీనియర్‌నాయకులు గురురాజారావు దేశాయ్ క్లస్టర్ ఇంచార్జీ కాశిం వలిలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా అవిష్కరించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఎన్‌టిఆర్ హమారా హాయ్ అంటూ నినాదాలు చేస్తు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని పేద బడుగు, బలహీనత దళిత వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషిచేసిన తీరు, ఇచ్చిన హామిలను మరిచి ప్రజల మోసం చేసిన తీరును రాష్ట్ర వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల మరింత ఆదరణ పెరిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి 42 వ అవిర్భావ వేడుకలకు నందవరం మాధవరావు దేశాయ్, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు వీరన్నగౌడ్, కనకవీడు రఘుమూర్తిస్వామి, మండల కన్వీనర్ చిన్నరాముడు, పూలచింత బర్త్ డే గురుస్వామి, జోహరాపురం గజేంద్రారెడ్డి, సోమలగూడురు వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, హలహర్వి రైస్‌మిల్ నారాయణరెడ్డి, ఇబ్రహింపురం గురజాల, రాయచోట పోనకల దిన్నె పలువురు నాయకులు ధుమ్మా కొట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కంచుకోటగా పిలువబడెను. నందవరం మండలంలోని విభేదాలు భగ్గుమంటున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్నా నందవరం నాయకులు వద్ద సమన్వయ లోపం లేనందునా కార్యకర్తల మధ్య అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా మండలంలోని నాయకుల మధ్యవిభేదాలు పొగొట్టాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు.

## సిఎం సభకు భారీగా బయలుదేరిన వైసిపి నాయకులు



**హొళగుంద,మార్చి 29,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేము సిద్ధం..కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు పర్యటనకు సిఎం జగన్ వస్తుండడంతో హొళగుంద మండలం నుండి వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లినట్లు వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,వైసిపి సీనియర్ నాయకులు శేషప్ప,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్పలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామం నుండి మేము సిద్ధం కార్యక్రమానికి భారీగా తరలివెళ్లామని తెలిపారు. సిఎం జగన్ ఐదేళ్ల పాలనలో పేదప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాల ద్వారా రూ.2.7లక్షలకోట్లు పేదప్రజలకు అందాయన్నారు. ఈ పథకాలుఇలాగే కొనసాగాలన్నా,మరిన్ని మెరుగైన పథ కాలు రావాలన్నా రాబోయే ఎన్నికల్లో మళ్లీ సిఎంగా జగన్‌మోహన్‌రె డ్డిని,ఆలూరు నియోజకవర్గం నుండి విరుపాక్షి, ఎంపి అభ్యర్థి బివై రామ య్యలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికలలో అసెంబ్లీ స్థానాలు 175/175,25/25 పార్లమెంట్ స్థానాలు గెలిచేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలను దోచుకున్న చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో తన బుద్ది చెప్పాలన్నారు. పొత్తుగా వస్తున్న తెదేపా,జనసేన,బిజెపిలు ఒక్క సీటు కూడా గెలవదన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దర్తప్ప,ఎస్‌కె గిరి,అశోక్‌రెడ్డి,కోకన్వీనర్ రవి,మహేష్,రామకృష్ణ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ఆలూరు,మార్చి 29,ప్రభాతవార్త :** ఆలూరు మండలంలోని అన్ని చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని సిఎస్ఐ,ఆర్‌సిఎం,హోసన్న మందిరాలతో పాటు మండలంలోని మొలగవల్లి కొట్టాల,అత్తిబెళగల్,ముద్దనగేరి,హులేబీడు తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దైవ సేవకులు యేసుక్రీస్తు మరణంపై సందేశం అందించారు.

## ఏడు మాటల ధ్యానం.. క్రైస్తవులకు జీవనయానం..

**-భక్తి శ్రద్ధలతో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు..**



**కోసిగి, మార్చి 29, ప్రభాతవార్త :** మానవాళి పాపాల కోసం సిలువపై యేసుక్రీస్తు శ్రమలు పొందుతూ ఆకాశానికి, భూమికి మధ్యలో వ్రేలాడుతూ పలికిన ఏడు మాటల ధ్యానమే.. ప్రతి క్రైస్తవుడికి జీవన యానంగా మారిందని, క్రైస్తవుల ఫాదర్‌లు, పాస్టర్‌లు, దైవజనులు అన్నారు. శుక్రవారం క్రైస్తవులకు అత్యంత ముఖ్య పండుగైన గుడ్‌ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో ఘనంగా వేడుకల జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోసిగిలోని ఆర్‌సియం, క్రీస్తుసంఘం, సియస్ఐ, ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఏడు మాటలను ద్యానించారు. ఈ సందర్భంగా క్రీస్తుసంఘం దైవజ నులు డాక్టర్ రాజారత్నం, ప్రేమ్‌కుమార్‌లు ప్రసంగిస్తూ లోక పాపాలను మోసికొను పోవు దేవుని గొర్రెపిల్లగా ఆ దేవదేవుడు ఈ లోకానికి వచ్చాడని, అందరి కోసం ఆ యేసుక్రీస్తు సిలువపై మరణించాడంతో మానవాళికి పాపా ప్రక్షాళన జరిగిందన్నారు. అనంతరం ఏడు మాటలను ప్రత్యేకంగా నిర్ణయించిన ఏడుగురు భక్తి శ్రద్ధలతో ధ్యానించారు. చివరిగా 40 రోజులు ఉపవాస దీక్షలు చేసిన వారికి మజ్జిగ, చల్లని పానీయంలను అందించారు. అలాగే వందగల్లు గ్రామంలోని క్రీస్తు సంఘం, కోసిగిలోని సిద్ధప్పపాలెంలో ఉన్న యేసుక్రీస్తు ప్రార్థన మందిరం చర్చిలో భోజన వసతులు కల్పించారు..

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



**దేవనకొండ,మార్చి 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీ నర్ విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మండల నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగ న్న,మలకన్న,ఆకుల వీరేష్,బండ్లయ్య,మల్లయ్య,రాజశేఖర్ గౌడ్,రాజా సాహె బ్, నాగేశ్వరరావు, పెద్దయ్య, నాగేష్, గోవిందు, వెంకటేష్, మస్తాన్ తదితరులున్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి



**కర్నూలు విద్య, మార్చి 29, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి ఎస్ షాబిర్ బాషా డిమాండ్ చేశారు. శుక్రారం స్థానిక సిపిఐ కార్యాల యంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలైన నా రాయణ, చైతన్య, బిర్లా, ఓపెన్ మైండ్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, శ్రీలక్ష్మి స్కూల్ తదితర విద్యాసంస్థలు విద్యాసంవత్సరం పూర్తికాకముందే ప్రభుత్వ నిబంధ నలు తుంగలో తొక్కి యదేచ్ఛగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాం న్నారు. విద్యాశాఖాధికారులు యాజమాన్యాల అడుగులకు మడుగులు వొత్తుతూ వారిచ్చే మామూళ్ళ మత్తులో మునిగితేలుతూ చూసి చూడనట్ల వ్యవహా రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలలు యదే చ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా విద్యాశాఖాధికారులు ఏ ఒక్క ప్రకటన ఇవ్వక పోవడం, ప్రత్యక్ష హెచ్చరికలు జారీచేయకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వెనకున్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. విద్యాసంస్థల తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘీస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల న్నారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్, నగర నాయకులు ప్రేమ్, గౌస్, రఫీక్, కళ్యాణ్, హరీష్, పాల్గొన్నారు.

## రూ.11.75 లక్షలు పట్టివేత

**నంద్యాల క్రైం, మార్చి 29, ప్రభాతవార్త:** ఎన్నికల ఈసి యాక్టులోని భాగంగా నంద్యాల పట్టణంలో నిల్వ ఉన్న రూ.11,75 లక్షలను ఫ్లయింగ్‌స్క్వాడ్ పట్టివేశారు. శుక్రవారం అర్ధరాత్రి బాలాజీ కాంప్లెక్స్‌లో ప్లేవుడ్ షాపు యజమాని ధీన్‌జీర్ అహ్మద్ వద్ద డబ్బు నిల్వ ఉండగా ఫ్లయింగ్‌స్క్వాడ్ డిపూ ్యటి తహశీల్దార్ పక్కీర్ అహమ్మద్ దాడులుచేసి పట్టుకొని నగదు సీజ్‌చేసినట్లు తెలిపారు.

## గుడ్‌ఫ్రై డే సందర్భంగా ప్రార్థన మందిరాల్లో ఎమ్మెల్యే



**నంద్యాల క్రైం, మార్చి 29, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని హోలిక్రిథరల్ పెద్ద చర్చి నందు నిర్వహించిన ప్రతే ్యక ప్రార్థనల్లో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గురువులు పాల్‌రాజరావు ప్రార్థనలు చేసి ఆశీర్వవచనాలు అందించారు. క్రీస్తు యొక్క శుభాలు, ఆశీర్వాదాలు అందరికి ఉండాలని కోరారు.

## సిద్ధం సభకు తరలిన జనం



**నందవరం, మార్చి 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి రానున్న సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం అభ్యర్థి బుట్టా రేణుక ఏర్పాటు చేసిన సిద్ధం సభకు మండల కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్ అధ్వర్యంలో శుక్రవారం జనం తరలివెళ్లారు. మండలం నుంచి 50 ప్రత్యేక బస్సులు, 100 ఆటోలు, 1000 ద్విచక్ర వాహనాల్లో వైసీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర ్తలు అభిమానులు సుమారు 4500 మందికి పైగా సభకు తరలివెళ్లారు. మండలంలోని కనకవీడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి, ముగతి సర్పంచ్ వీరపాక్షిరెడ్డి, జడ్పీటిసి నిఖీల్ చక్రవర్తి, ఎంపిటిసి రమేష్‌గౌడ్, దత్తాత్రేయ గౌడ్, యల్లా గౌడ్, సర్పంచ్ మద్దేశ్వరమ్మ, వెంకటరాముడు, హలహర్వి రామకోటి రెడ్డి, కనకవీడు పేట శ్రీనివాసరెడ్డి, సోమలగూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, గురజాల రాజారెడ్డి, జాన్, నాగలదిన్నె రాజేషయ్యశెట్టి, కేతం నాగప్ప, పూల చింత సురేష్‌గౌడ్, గంగవరం వీరుపాక్షిరెడ్డి, జోహారాపురం ఎంపిటిసి రాజమోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, చిన్నకొత్తలి సోమన్న, పెద్ద కొత్తలి రాముడు, కైరవాడి చాంద్, వెంకటేష్, ఇబ్రహింపురం ప్రకాష్‌రెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి, డీలర్ రాముడు, శక్కరప్ప, మాచాపురం గాలేన్న, పలదొడ్డి కోటేశ్వర నాయకులు, కార్యకర్తలు సిద్ధం సభకు తరలివెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను చేయడమే లక్ష్యమని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి నందవరం మీసాల సంపత్‌గౌడ్, చాంద్, వార్డు మెంబరు రామాంజనేయులు, సుగురప్ప, చుక్కా బాలరాజు, చుక్కా హనుమంతు, మాల పంపయ్య, జైపాల్, ఇతర వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఆశయాల కోసం సైనికుల్లా పనిచేద్దాం



**బేతంచెర్ల, మార్చి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారి గౌరవాన్ని నాడు ఢిల్లీలో తాకట్టు పెడుతున్న పాలకులను చూసి చలించిపో యిన స్వర్గీయ నందమూరి తారకరామారావు టిడిపి పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిన ఆయన ఆశయాల కోసం ప్రతిఒక్కరం సైనికుల్లా పనిచేద్దామని టిడిపి పట్టన అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, మండల కన్వీనర్ యల్లా నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం టిడిపి అవిర్భావ దినోత ్సవాన్ని పురష్కరించుకొని స్థానిక టిడిపి కార్యాలయం నందు నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు పార్టీ పార్టీ జెండాను ఎగురవేవారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1982 నాటికి తెలుగువారి ఆత్మగౌరవానికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక 1982 మార్చి 29న స ్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. హరిజన, గిరిజన దళిత వర్గాలు అడవుల్లో, గుడిసెల్లో మగ్గిపోతున్న వెనకబడిన తరగతులు అట్టడుగుకు నెట్టబడుతు న్నాయని చూసి సహించలేక నాడు అన్నివర్గాలకు ప్రాధాన్యత ఇస్తు టిడిపితో రాజకీయ చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పడం జరిగిందన్నారు. అదే అశయాలను నిరంతరం కొనసాగించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం కోసం అందరు ఎలాంటి త్యాగానికైనా సిద్ధం కావాలని హితవు పలికారు. ఈకార్యక్ర మంలో టిడిపి నాయకులు రవీంధ్రనాయక్, మాధవ్, వెంకటరాముడు, మద్దిలేటిరెడ్డి, సుబ్బారెడ్డి, మేకల నాగరాజు, రూబెన్, ఉన్నం సుధాకర్, ఉన్నం చంద్రశేఖర్, పోలూరు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వమానవాళి పాప విముక్తి కోసమే క్రీస్తు శిలువయాగం

**– ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు– రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు**

**ఆదోనిలీగల్, మార్చి29, ప్రభాతవార్త;** సర్వమానవాళి పాపవిముక్తి కోసమే క్రీస్తు శిలువలో బలియాగం నొందాడని ఆదోని కతోలిక చర్చి ఫాదర్ రెవరెండ్ కోల విజయరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండిగిరి బాలయేసు చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు సెయింట్ జోసఫ్ హైస్కూల్ మైదానంలో క్రైస్తవులు శిలువను భుజాన మోస్తూ ర్యాలీగా ప్రధాన రోడ్డుగుండా చర్చి మైదానం చేరుకున్నారు. అనంతరం గురువులు మాట్లాడారు. పాపంలో పడిన మానవజాతి రోధించడాన్ని ఆ దేవాధిదేవుడు తన ఏకైక కుమారుడు క్రీస్తును ఈ లోకానికి పంపడం జరిగిందన్నారు. దేవుని ప్రేమ ఎంతో గొప్పదని, మానవులమైన మనం ఆ ప్రేమను గుర్తించి గ్రహించుకోవాలన్నారు. చేయని నేరానికి క్రీస్తు బలియై శిలువలో బలికావడం జరిగిందన్నారు. క్రీస్తు మృతిచెందడం శిలువలో పలికిన 7 మాటలను గుర్తు చేశారు. క్షమాపణ అనే బలమైన శక్తిని ప్రతిఒక్కరూ కలిగి ఉండాలన్నారు. క్రీస్తుబాటలో ప్రేమ, దయ, కరుణ, పశ్చాత్తాపం లభిస్తుందన్నారు. క్రీస్తు శిలువలో మనకోసం అనుభవించిన శ్రమలను గుర్తు చేసుకోవడమే శుభ శుక్రవారం ప్రధాన ఘట్టమన్నారు. అలాగే పట్టణంలోని సీఎస్ఐ, బేరయ్య, సియోనూ, మందిరం, మహిమ, హోసన్నలతో పాలు పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రెవరెండ్‌ఫాదర్ కె.బాలరాజు, కన్యస్త్రీలు అధిక సంఖ్యలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మకుటం లేని కథనాయకుడున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న టిడిపి స్థాపించారు. 9 నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కూకటి వెళ్ళతో పేకలించి

**కర్నూలు నూ ్యసిటి, మార్చి 29, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత ్సవ వేడుకలను కర్నూలు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ సంజీవ్‌కుమార్, కర్నూలు పార్లమెంటు అభ్యర్తి బస్తిపాటి నాగరాజు, కర్నూలు అభ్యర్థి టీజీ భరత్ పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు కీ.శే.నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ 1982 వరకు ముందు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిరాటకంగా 40 సంవత ్సరాలు పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీ కాంగ్రెస్‌పెద్దలకు తాకట్టుపెట్టారు. అప్పుడు ఆంధ్రులు అంటే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చిన్నచూపు ఉండేది ఇలాంటి సమయంలో ఆంధ్రుల ఆత్మగౌరవం నినాదంతో ఓడించారు. 1983 జనవరి 9న ఆంధ్రరాష్ట్ర మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ఎన్‌టిఆర్ పదవిబాధ్యతలు చేపట్టి గిన్నిస్ పుస్తకంలో చోటుసంపాదించారు. తెలుగువారి కోసం పాటుపడిన ఎన్‌టిఆర్ సేవలను కేంద్రం వారికి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం బిజెపితో మన భాగస్వామ్యం ఉన్నందున రానున్న ఎన్నికల్లో గెలుపొందిన తరువాత నారా చంద్రబాబు నాయుడు కేంద్రంలోని బిజెపిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, పి రవికుమార్, జె తిరుపాల్‌బాబు, సిపీ వెంకటేశ్వర్లు, కె పరమేష్, సంజీవలక్ష్మీ, షేక్ ముంతాజ్, సత్రం రామకృష్ణుడు, జేమ్స్, హనుమంతరావు చౌదరి, నాగరాజు యాదవ్, కృష్ణ, కె వెంకటేష్, రామకృష్ణ, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్న పెండేకంటి వారసుడుకిరణ్



**కోవెలకుంట్ల,మార్చి29,ప్రభాతవార్త :** అర్యవైశ్య ప్రముకుడు పెండేకంటి వారసుడు పెండేకంటి కిరణ్‌కుమారు ఎట్టకేలకు తెలుగు దేశం పార్టి తీర్థము పుచ్చుకున్నారు.మండల కేంద్రమైన సంజామల గ్రామానిక చెందిన మాజీ మార్కెట్ యాడు చైర్మన్, మాజీ కెడిసిసి బ్యాంకు చైర్మన్ అయిన పెండేకంటి కిరన్‌కుమారు ఎట్టకేలకు చం ద్రబాబునాయకుడు సమక్షంలో బిసి సారథ్యములో తిరిగి పొంత గూటికి చేరారు. 2019 ఎన్నికల తర్వాత కిరన్ వైసిపిలో చేరడము జరిగింది. అక్కడి ఇముడలేక తిరిగి తన సొంత పార్టి అయిన తెలుగు దేశంలోకి శుక్రవారము చేరారు. అయనను పార్టి జాతీయ అద్యక్షులు నారాచంద్ర బాబునాయుడు కండువ కప్పి సాదారంగా పార్టిలోకి అహ్వానించారు.

## సీఎం జిల్లాలో పర్యటించడం సిగ్గుచేటు

: టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ఎన్నికల సమయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధం సభలు అంటూ జిల్లాలో పర్యటించడం సిగ్గు చేటు అని నందికొట్కూరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అని అడగడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు ఎంపీ స్థానాలతో పాటు 14 అసెంబ్లీ స్థానాలను ప్రజలు వైసీపీకి కట్టబెట్టారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేస్తే వైసీపీ ఇన్నేళ్లలో ఏ ఒక్క అభివృద్ధి చేపట్టకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రాణపదంగా భావించే గుండ్రేవుల ప్రాజెక్ట నిర్మాణాన్ని విస్మరించడంతో పాటు నంద్యాల జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కర్నూలు న్యాయ రాజధానిగా పత్రికల వరకే పరిమితమైందన్నారు. అసలు రాజధానే లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ ఓట్లు అడిగేందుకు పర్యటిస్తున్నారో వారికే తెలియాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రసాదరెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుయతీంద్రతీర్థుల సమారాధన వేడుకలు



**మంత్రాలయం,మార్చి 29,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుయతీంద్రతీర్థుల 11వ సమారాధన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ సుయతీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు.మహా పంచామృతాభిషేకం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలనంతో పీఠాధిపతి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు.శ్రీమఠం పండితులతో ప్రవచనాలు అందించారు.విదూషి రూపశ్రీ ప్రభంజన్ వారు చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ వేడుకల్లో ఏపినుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో పండిత కేసరి,రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లుఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపినరసింహమూర్తి,ద్వారపాలకఅనంతస్వామి పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపాల్టీ నిధులను దుర్వినియోగం చేసిన శిల్పా కుటుంబం

- నంద్యాలకు ఏమి చేశాడో చెప్పకుండా దాటేసిన జగన్
- జగన్ సభ అట్టర్‌ప్లాప్... నంద్యాల ద్రోహి జగన్, శిల్పా



**నంద్యాల, 29 మార్చి, ప్రభాతవార్త:** గత 20ఏళ్లుగా నంద్యాల మున్సిపాల్టీని తమ ఆధీనంలోకి ఉంచుకుని కోట్లాది రూపాయల మున్సిపాల్టీ నిధులను శిల్పా కుటుంబం దుర్వినియోగం చేసిందని నంద్యాల తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్‌ఎండీ.ఫరూక్ ఆరోపించారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏం చేశాడో చెప్పమని అడిగితే దాటేసి పోయాడని, నంద్యాలలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం సభ అట్టర్‌ప్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. నంద్యాలకు జగన్మోహన్‌రెడ్డి, శిల్పా కుటుంబం ద్రోహం చేశారని నంద్యాలలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని గతంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని కాని నేడు ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఉపాధి కల్పించలేదని అసలు నంద్యాల అభివృద్ధికి ఎలాంటి తోడ్పాటు అందించలేదని విమర్శించారు. నంద్యాల అభివృద్ధి చెందిందంటే కేవలం తెదేపా హయాంలోనేనని నంద్యాల ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడానికి కారణం శిల్పా కుటుంబమే కారణమన్నారు. నంద్యాలలో రహదారుల ఏర్పాటుకు తమ సొంత స్థలాలను ఇచ్చామని ఎప్పుడైనా శిల్పా కుటుంబం ఒక్క సెంటు భూమినైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. గతంలో ఓ కౌన్సిల్ సభ్యుడు మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులను గొర్రెలను కొన్నట్లు కొన్నామన్న మాటను గుర్తు చేస్తూ డబ్బు ఉందన్న గర్వంతో, అహంకారంతో శిల్పా కుటుంబం విర్రవీగుతోందని, ప్రజలను కూడా డబ్బుతో కొనాలని చూస్తుందని ప్రజలందరూ గమనిసున్నారని మీ కుయుక్తులను తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు తులసిరెడ్డి, ఏవీఆర్.ప్రసాద్, రామచంద్రరావులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు గర్విస్తున్నా

-కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, మార్చి 29, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీలోఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని కర్నూలు నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. టిడిపి అవిర్భావ దినోత ్సవం సందర ్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గ ్న్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం టిడిపి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంటా టీజీ మాట్లాడుతూ చంద్రబాబు లాంటి గొప్పనాయకుడు నాయకత్వంలో పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే రాజకీయ పార్టీ మాత్రమే కాదని తెలుగుదేశం ఒక ఎమోషనల్ అన్నారు. పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకులు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఈసారి ఎన్‌టిఆర్‌కి భారత రత్న దక్కుతుందని అశిస్తున ్నట్లు భరత్ తెలిపారు. పేద ప్రజల కోసం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. తెలుగు ప్రజలు ఎన్‌టిఆర్‌ను ఎప్పటికి గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నేతలు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



**చాగలమర్రి,మార్చి29,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీప ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నూ ్య బిల్డింగ్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు రాష్ట్ర మైనారి ్టసెల్ ఉపాధ ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, యూనిట్, 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ఎంఎస్ అన్సర్‌బాషా, జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో ఆ కాలనీకి చెందిన సుబ్బయ్య, లక్ష్మిదేవి, నాగయ్య, నాగేంద్ర, అల్తాఫ్, వెంకటేష్, పద్మ, దేవి, ఉసేనమ్మ, మాలిన్‌బీ, నాగిరెడ్డి, గైబుసా, పెద్దిరెడ్డి మరో 40 కుటుంబాలు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయి టీడీపీలో చేరుతున్నరన్నారు. తమ మీద, పార్టీ మీద నమ్మకంతో చేరుతున్నవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, కొలిమి ఉసేన్ వలి, కొలిమి షరీఫ్, జెట్టి బాలుడు, జెట్టి ప్రసాద్, జెట్టి సుధాకర్, జెట్టి కుమార్, సల్ల నాగరాజు, కెఆర్‌కె రవి, ఆవుల ప్రతాప్, అనిఫ్, మౌలాలి, వెంకటయ్య, అజీమ్, నూర్‌బాషా, బ్రహ్మానందరెడ్డి, శేఖర్‌రెడ్డి, గుత్తి నరసింహులు, గఫార్, రామతీర్థం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెకు మాజీ సీఎం చందబ్రాబు వరాల జల్లు



**కొలిమిగుండ్ల,మార్చి29,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే బనగానపల్లెలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రింగ్‌రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. బనగానపల్లె నియోజకవర ్గంలో ప్రజల ప్రధాన జీవనాధారమైన నాపరాళ్ల పరిశ్రమకు అన్ని విధాలుగా అండగా నిలిచి పూర్వవైభవం తెప్పిస్తామని హామీ ఇచ్చారు. బనగానపల్లె పట్టణంలో నిరుపేద ప్రజలకు ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల స్థలం ఇస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అదే విధంగా కోవెలకుంట్ల పట్టణానికి బైపాస్ రోడ్డు, బనగానపల్లె పట్టణంలో యువత చదువు కోసం ఇంజనీరింగ్ కాలేజి నిర్మిస్తామన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో విస్తారంగా సిమెంట్ పరిశ్రమలు నిర్మాణం అవుతున్నందున స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు తమవంతు ప్రోత్సాహం అందిస్తామని మాజీ సీఎం హామీ ఇచ్చారు. అదే విధంగా బనగానపల్లె పట్టణంలో అత్యధికంగా జనాభా కలిగిన ముస్లిం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారిని ఆదుకుంటామన్నారు. బనగానపల్లె,కోవెలకుంట్ల పట్టణాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన షాదిఖానాలన్ని పూర్తిచేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదే విధంగా నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమల కోసం భూములు సేకరించిన పరిశ్రమలు నిర్మించకుండా భూములను తమ స్వాధీనం ఉంచుకున ్న పరిశ్రమ యాజమాన్యాల పై ఒత్తిడి తెచ్చి సిమెంట్ పరిశ్రమల నిర్మాణానికి కృషి చేస్తామని పరిశ్రమలు నిర్మించకుంటే భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విజ్ఞప్తి చేసిన ప్రతి హామీని అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించడంతో తెలుగు తమ్ముళ్లు పెద్దఎత్తున హర్షధ్వానులు ప్రకటించారు. బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఊహల్లో మీరు..వ్యూహంలో మేము..!

:- తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని,మార్చి 29,ప్రభాతవార్త :** పొత్తుల్లో భాగంగా ఆదోని టికెట్ బిజెపికి వచ్చినందుకు అధికార పార్టీ(వైసిపి) నాయకులు,శ్రేణులు ఈసారి కూడా గెలుపు తథ్యం,విజయం మాదే అంటూ ఊహల్లో తేలిపోతున్నారు. మీరు ఊహల్లో ఉండండి,మా వ్యూహం ఏంటో చూపిస్తామంటూ టిడిపి మాజీ ఇంచార్ ్జ,మహిళా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ వ్యాఖ్యానించారు. శుక్రవారం తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆశయాలను గుర్తుకు చేస్తూ 42వ ఆవిర్భావ దినోత్సవం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలు,పార్లమెంట్ స్థానం కలిపి మా తెలుగుదేశం పార్టీ అధిష్టానం, పొత్తుల అధినేతలతో కలిసి బిసిలకే పెద్దపీఠ వేశారన్నారు. కర్నూలు జిల్లాలో బడుగు,బలహీన వర్గాల సత్తా ఏంటో ఈసారి చాటుతామన్నారు. మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ పొత్తుల్లో భాగంగా ఆదోనికి బిజెపి అభ్యర్థి,విద్యావంతుడు,వైద్యులు అయిన వాల్మీకి పార్థసారథికి టికెట్ రావడం సంతోష పరిణామమన్నారు. ఆదోని ప్రజలు కూడా కొత్త నీరు కావాలని కోరుకుంటున్నారన్నారు. మూడవ వ్యక్తి కావాలని ఆశిస్తున్నారన్నారు. ఈ నిర్ణయం ఆదోనికి శుభసూచకమన్నారు. ఆదోనిలో బిజెపి అభ్యర్థిని గెలిపించుకుంటే దేశంలో నరేంద్రమోడీ పాలనతో ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయో కేంద్ర పార్టీతో ఎన్‌డిఏతో పొత్తుల్లో ఉన్న మేము కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదోనికి ప్రత్యేక నిధులు,పరిశ్రమలు,ప్రాజెక్టులు వస్తాయని అందుకే ఆదోనిలో బిజెపి అభ్యర్థి పార్థసారథి,కర్నూలు పార్లమెంట్‌లో తెదేపా అభ్యర్థి నాగరాజును గెలిపించుకుని వైకాపా విముక్తి పాలన నుండి జిల్లాను రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడుమూరులో అడుగడుగునా.. జగనన్నకు నీరాజనాలు...

- అభివాదంతో జనాకర్షణ- పూల వర్షంతో అపూర్వ స్వాగతం పలికిన కోడుమూరు ప్రజలు



**కోడుమూరు,మార్చి 29, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వైసీపీ అధినే త,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోడుమూరులో పర్యటించారు. పట్టణంలోకి అడుగు పెట్టిన జగనన్నకు కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌లు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో ఎన్నికల ప్రచారానికి వసు ్తన్న జగనన్నను చూసేందుకు ప్రజలు ఉదయం నుంచే రహదారులపైకి వచ్చారు. జన తాకిడితో కోడుమూరు పట్టణ రహదారులన్నీ కిక్కరిసి పోయ్యాయి. అడుగడుగునా బాణసంచాలు పేలుస్తూ జగనన్నకు పూల వర్షం కురిపిస్తూ జన నీరాజనాలతో జగనన్న బస్సు యాత్ర సాగింది. ఈ యాత్రకు వూహించిన దాని కంటే జనం భారీగా తరలి రావడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చూపిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల ప్రచారానికి వినియోగించిన రథంపై వైస్.జగన్‌మోహన్‌రెడ్డి, కర్నూలు వైసీపీ అభ్యర్థి బివై రామయ్య,కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్‌లు ప్రజలకు వారంతా అభివాదం చేశారు. పట్టణ ప్రధాన రహదారులల్లో రెండు చోట్ల జగన్‌మోహన్‌రెడ్డి బస్సు నుంచి కిందకు దిగి ప్రజల సమస్యలను ఆకలించారు. అంతే గాక కోడుమూరు పట్టణంలో చేనేత కార్మికులు తయారు చేసి మగ్గం చీరల పని విధానాలను పరిశీలించారు. అంతే గాక పట్టణ వైసీపీ నాయకులు జీతూరి ప్రవీణ్ కుమార్ జగనన్నను కలిసి ఎన్నికల సమరంలో విజయవిహారం సాధించాలని ఆకాంక్షించారు. ఇదే మార్గాన పట్టణంకు చెందిన బుడగజంగాలు బస్సు ముందు ఆట పాట ప్రదర్శనలను ప్రదర్శించి జగనన్నను అబ్బురపరిచారు. మొత్తం మీద కోడుమూరులో సాగిన జగనన్న బస్సు యాత్రను కోడుమూరు వైసీపీ శ్రేణులు విజయవంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వైసీపీ నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,క్రిష్టారెడ్డి,బి.రమేష్‌నాయుడు,రవికుమార్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి ,ఈశ్వ రరెడ్డి,బి.వెంకటేశ్వర్లు, మాదులు,లింగమయ్య,రాఘవేంద్ర,హనుమంతు,లాయర్ ప్రభాకర్,ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైంది



**చాగలమర్రి,మార్చి29,ప్రభాతవార్త:** రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైందని రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక లాల్‌స్వామి మకానం వద్ద ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి, చక్రంబీడీ అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన విందులో గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని వారికి స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించారు. ముందుగా మత పెద్ద అబ్దుల్ మజీద్, యూనుస్‌లు ప్రత్యేక దువా నిర్వహించి గంగుల ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెలంతా కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు ఉంటారని ఈ దీక్షల వల్ల ప్రజలకు మంచి సందేశాన్ని ఇస్తుందన్నారు. అల్ల కరుణ, ప్రేమ, అనురాగం ప్రజలందరికి అందించాలని ఆయన కోరుకున్నమన్నారు. ఈ ఇఫ్తార్ విందులో జిల్లా జేజీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, ముల్లా ఖాదర్ బాషా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**డోన్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ కేంద్రమైన డోన్ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోట్ల దంపతుల పెద్దకూతురు కోట్ల నివేదితమ్మ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టిఆర్ నగర్ పెట్రోల్‌బంక్ వద్ద కొత్తగా ప్రారంభమైన టిడిపి కార్యాలయంవద్ద పార్టీ జెండాను నివేదితమ్మతోపాటు పార్టీ సీనియర్ నాయకులు టిఇ పెద్దకేశవయ్యగౌడ్‌లు కలసి ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన గావించి టిడిపి శ్రేణులు అంజలి ఘటించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వలసల రామక్రిష్ణ, కోట్రికె ఫణిరాజ్, టిడిపి లీగల్ అడ్వయిజర్ శ్రీనివాసభట్, పార్టీ నాయకులు మర్రి రమణ, ఓబులాపురం శేషిరెడ్డి, పార్టీ నాయకులు చాటకొండ ఓంప్రకాష్, రవి, ఖాధీర్, టిఆర్ నగర్ టైలర్ ఖాజా, మర్రి చక్రపాణి, వెంకటనాయునిపల్లి శ్రీనివాసులు, మిద్దెపల్లి గోవిందు, శ్రీరాములు, కన్నపుకుంట దేశాయి విష్ణువర్ధన్‌రెడ్డి, డిష్ రఫి, బిజెపి మహారాజ్, మర్రి మణి, తోటా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గర్వించేలా టీడీపీ ఆవిర్భావం : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని, ప్రజలకు కూడు, గుడ్డ, నీడ నినాదంతో తెలుగు జాతి గర్వించేలా నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించాడని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం తెదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను మాండ్ర శివానందరెడ్డితో పాటు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యలు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతున్న సమయంలో తెలుగు జాతి ఆత్మగౌరవం కాపాడడం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఒక్క సంవత్సరం లోగానే అధికారం చేజిక్కించుకున్నారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అతి తక్కువ ధరకే పేదల కడుపు నింపేందుకు రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు ప్రాముఖ్యతనిస్తూ వారిని ఆర్థికంగా, రాజకీయంగా పైకి తెచ్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి రామారావు ఆశయ సాధన కోసం నేటికీ ఆ పార్టీనీ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రజలను దోచుకోవడం, దాచుకోవడంతోనే పాలనా సమయం వెచ్చించిందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి అనే మాటే లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భాస్కరరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, ముర్తుజావలి, జాకీర్‌బాష, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం అవిర్భవించిన పార్టీ తెలుగుదేశం -బైరెడ్డిరాజశేఖర్‌రెడ్డి

-జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం



**నందికొట్కూరు,మార్చి 29,ప్రభాతవార్త:** పేదల కోసం అవిర్భవించిన పార్టీ తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ 42వ వార్షికోత్సవం సంధర్భంగా తెలుగదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు న్.టి.రామరావు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించారని, ప్రజల ముంగిటకే మండల వ్యవస్థ ద్వారా పాలన తెచ్చారని, అలాగే నిత్యావసర వస్తువులు, చేనేత రంగం ద్వారా బట్టలు, పేదలకు గృహవసతి కల్పించారన్నారు. హైదరాబాద్‌లో మతకలహాలను లేకుండా చేశారని ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలే నేటి వరకు కొనసాగుతున్నాయని ఎలాంటి అవినీతికి స్తానం లేకుండా పాలన చేసిన ఘనత ఆనకే దక్కుతుందన్నారు. ఒక్క చాన్స్ అంటు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేశాడని ఎక్కడ చూచిన దోపిడి పెరిగిపోయిందని, రాష్ట్రాన్ని డ్రగ్ ఆంధ్రగా మార్చాడని, ఇసుక దందా, మద్యం దందా అన్ని జగన్‌మోహన్‌రెడ్డి కనుసైగల్లో జరుగుతన్నాని, ఆయన తెలిపారు. ఈ కార క్రమంలో నాయకులు నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బైరెడ్డి సమక్షంలో భారీగా టిడిపిలో చేరికలు :** వైకాపాకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం కొత్తపల్లి మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ్ములు,కృష్ణుడు టిడిపిలో చేరారు. వీరికి బైరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్మానించారు. అలాగే జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామానికి చెందిన పలువురు త్రినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.

## ప్రమాదానికి గురైన వారిని పరామర్శించిన బైరెడ్డి సిద్దార్థరెడ్డి

**పాములపాడు,మార్చి 29,ప్రభాతవార్త:** రాష్ట్ర శాప్ చైర్మన్ ఆదేశాల మేరకు నంద్యాల జరిగిన సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి సిద్దం సభకు వెళ్ళి తిరిగి వస్తూ నంద్యాల సంజీవనగర్ గేట్ వద్ద పాములపాడు మండలం జూటూరు మరియు సి.ఆనందాపురం గ్రామానికి చెందిన వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఇందులో 28 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న శాప్ చైర్మన్ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ మీకు అండగా ఉంటుందని రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రామలింగేశ్వర్‌రెడ్డి భాధితులకు రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జూటూరు సర్పంచ్ నాయిని



సావిత్రమ్మ, పాములపాడు మండల ఉపాధ్యాక్షురాలు కొండా వరలక్ష్మి, వైకాపా నాయకులు కొండా దర్గయ్య, మధు, సలాంబాష తదితరులు పాల్గొన్నారు.